ఖైరతాబాద్ నియోజకవర్గం
ప్రజల మాట ప్రగతి బాట
5
నమస్తే తెలంగాణ
ntnews.com
శనివారం 4 నవంబర్ 2023

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

**ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్లు**

బంజారాహిల్స్/ఖైరతాబాద్,నవంబర్ 3: ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా పలు బస్తీల్లో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ డివిజన్ల పరిధిలోని ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొంటున్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పద్మాలయ అంబేద్కర్‌నగర్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఉద్యమకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సుదీర్ఘ పోరాటం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ తెచ్చుకోవడంతో పాటు అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నామని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కాకుండా వేరే పార్టీలకు ఓటేస్తే తీవ్రమైన నష్టం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత రాంచందర్, జి.నర్సింహ, ఉమ, విజయలక్ష్మి, విజయ్, జగన్, సురేష్, మాణిక్యం, వెంకటేష్, జానీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సోమాజిగూడలో ఇంటింటా ప్రచారం**

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిస్తూ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అమీర్‌పేట, శాంతినగర్, ఎస్ఆర్‌టీకాలనీ, బొంగులబస్తీ, ఆఫీసర్స్ క్వార్టర్స్, పోచమ్మబస్తీల్లో పర్యటిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పత్రాలను ఓటర్లకు అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్, ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, వనం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఉద్యమకారులు



ఖైరతాబాద్ డివిజన్ పరిధిలోని బాలాపుర బస్తీ, ఎర్రమంజిల్ కాలనీ, వెంకటరమణ కాలనీ, పద్మావతి కాలనీ ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు



ఎర్రమంజిల్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖైరతాబాద్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సంగీత యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు..

సోమాజిగూడ డివిజన్ ఎంఎస్ మక్తాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఫిలింనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దానం నాగేందర్ వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. మైనార్టీలకు అనేక రకాలైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో మహ్మద్ ఇంతియాజ్, ఇర్షాద్ పాషా, సాబేర్, ఫయాజ్, అజర్, మహ్మద్ అలీ, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.– బంజారాహిల్స్

గులాబీ గూటికి చేరిన

## బీజేపీ కార్పొరేటర్ దంపతులు



హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే దానం

హిమాయత్‌నగర్,నవంబర్3: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీ బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరుగుతున్నాయి. బీజేపీలో ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసినప్పటికీ బీసీ సామాజిక వర్గాలకు తగిన న్యాయం జరగడంలేదని భావించి కమలం పార్టీని వీడి గులాబీ గూటికి చేరిపోతున్నారు.ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే హిమాయత్‌నగర్ డివిజన్ బీజేపీకి కంచుకోటగా ఉన్న తరుణంలో అనూహ్య పరిణామాలతో బీటలు పడ్డాయి.ఎమ్మెల్యే టికెట్ ఆశించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ దంపతులు తీవ్ర అసంతృప్తి చెంది ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరడంతో డివిజన్‌లో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. రామన్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరడంతో బీజేపీ ఖాళీ అయినట్లేనని స్థానికులు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం గెలుపు కోసం అహర్నిషలుగా కృషి చేస్తామని రామన్‌గౌడ్ దంపతులు తెలిపారు.

**బీజేపీకి పలువురు రాజీనామా..**

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి చేసే అరాచకాలు,అవమానాలను భరించలేకనే తాము బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు పలువురు వెల్లడించారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్,హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రోహిత్‌రుద్రాంగి,మైనార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ జక్కి హుస్సేన్, సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.మల్లేశ్, మహేష్‌కుమార్,కె.శేఖర్, బీజేపీ ఓబీసీ సెల్ కన్వీనర్ బి.సత్యనారాయణలాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి అక్షిత్ జైస్వాల్,మహిళా మోర్చా కార్యదర్శి బింద్యాజైస్వాల్,ఎడ్యుకేషనల్ సెల్ కో–కన్వీనర్ సీతారాంరెడ్డి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు సాయికుమార్,మహిళా మోర్చాఅధ్యక్షురాలు శారద,ఉపాధ్యక్షుడు అర్జున్ సింగ్,కార్యదర్శి కె.కొండయ్య,నాయకులు మసూద్ నవాబు,జి.పురుషోత్తం,కె.రాకేష్,హితేష్,మధు,పద్మజ,షేక్ నదీం,సుజాత,రఘు, వెంకట్ రమణరావు,శ్రీనివాస్‌గౌడ్,జగదీశ్,జి.రాజుగౌడ్, రాకేష్ సంజ, హుస్సేన్ అలీఖాన్,లక్ష్మణ్‌యాదవ్,హరీష్‌యాదవ్, స్వప్న, సాబీర్, చోటు ఖాలీం,ఇర్ఫాన్ జబీర్,అంబిక జైస్వాల్,మహేష్ తదితరులు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## నేటి నుంచి దివాళీ మేళా

ఖైరతాబాద్, నవంబర్ 3 : సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్డులోని శ్రీశ్రీ రవిశంకర్ విద్యామందిర్‌లో శని, ఆదివారాల్లో దివాళీ మేళా నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ వెంకట్ నారాయణ, ప్రధానోపాధ్యాయురాలు శీలా రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శారీస్, దియా అండ్ డెకరేటివ్ ఐటమ్స్, కాస్మొటిక్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెల్లరీ, టాయ్స్, గేమ్స్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 నుంచి రాత్రి 7గంటల వరకు మేళా కొనసాగుతుందని, ఇతర వివరాల కోసం 7995008312 నంబరులో సంప్రదించాలన్నారు.

**అక్రమ మద్యం అరికట్టేందుకు చర్యలు**

హిమాయత్‌నగర్,నవంబర్3: కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు రూపొందించిన వెరిటయాప్‌ను వినియోగించాలని నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.గీత తెలిపారు.శుక్రవారం నారాయణగూడలోని ఎక్సైజ్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా అక్రమంగా మద్యం విక్రయించిన వారిని గుర్తించడంతో పాటు మద్యం సీసాలు రాష్ట్రానికి చెందినవా కాదా అనే విషయం ఈ యాప్‌తో స్పష్టమవుతుందన్నారు. యాప్ ఆధారంగా మద్యం సీసాపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఏ ప్రాంతానికి చెందినదో తెలుస్తుందన్నారు.తయారీ కోడ్,తేదీ,డిపో లొకేషన్,అమ్మకం జరిగిన ప్రాంతం,ధర తదితర వివరాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు.అక్రమ గోదాములు,అక్రమ మద్యం నిల్వలపై మరింత నిఘా పెంచామని ఎవరికైనా అనుమానం వస్తే టోల్ ఫ్రీ నంబర్ 1800–425–2523కు ఫిర్యాదు చేయాలని సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.